

# వైఎస్సార్ పాలన అందరికి ఆదర్శం....

## - ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

అక్షరవిజేత,ఆత్మకూరు/నెల్లూరు బ్యూరో : రాజకీయ జీవితంలో ఓటమి ఎరగని నాయకుడిగా, ఆరుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి పేద ప్రజలందరికి స్వర్ణయుగ పాలన అందించిన దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన అందరికి ఆదర్శమని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలోని ఎంజీఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ వద్ద గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ పూలమాలలతో అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. అనంతరం ప్రతి ఒక్కరూ పూలుచల్లి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు అనంతర ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలిచాయని, ఫీజు రీయంబర్స్ మెంట్, పించను పెంపు, 108, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించిన ఆద్యుడు అని పేర్కొన్నారు. ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన అనంతరం ఐదేళ్ల పాటు ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ తండ్రిని మించిన తనయుడిలా పేరు తెచ్చుకున్నారని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందచేస్తూ పాలన సాగించారని, సంక్షేమాభివృద్ధితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను మరిచి ప్రతిపక్ష పార్టీలపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారని, ఇలాంటి పాలనను ప్రజలు హర్షించరని పేర్కొన్నారు. ప్రజాభీష్టం మేరకు వారికి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందించాలని, ఇలా చెప్పిన దానికి కట్టుబడే రాజన్న పాలనలా సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, వైఎస్సార్సీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, జడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి పులిమి రమేష్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, హరికిషోర్ రెడ్డి, సయ్యద్ జమీర్ బాష, ముజ్జు, షేక్ పర్వీన్, కల్పనా రెడ్డి, హేమ, నియోజకవర్గ పంచాయతిరాజ్ విభాగ అధ్యక్షులు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, క్రిష్టియన్ సెల్ అధ్యక్షుడు నందవరం ప్రసాద్, సోషల్ మీడియా





కన్వీనర్ బాల అంకయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఆంద్రా సుబ్బారెడ్డి, ముతీవర్, కొప్పోలు వెంకటేశ్వర్లు, నందవరం ప్రతాప్, సుబ్బయ్య, జగ్రము, బ్రహ్మానాయుడు, బత్తిన నారాయణరెడ్డి, పాలేటి వెంగళరెడ్డి, గోవర్ధన్, సర్పంచ్ లు మాలేపాటి సతీష్, సూరం ప్రసాద్ రెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు పిలుపు**

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: కార్మికుల, కూలీల సమస్యలపై బుధవారం నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం నీలాద్రిపురం లో పని ప్రదేశంలో కార్మికుల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్మిక హక్కులు, చట్టాలు రక్షణ కోసం కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విరమించాలని, ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని, పని గంటలు 8 గంటల నుండి 12 గంటలు పెంచడాన్ని నిరసిస్తూ నిర్వహించే సార్వత్రిక సమ్మెలో కార్మిక, కర్షకులతో పాటు ప్రజల కూడా మద్దతు తెలియజేయల ని ఆయన కోరారు. ఉపాధి కూలీలకు 10 వారాలుగా తమకు రావలసిన బకాయిల కోసం ఎదురుచూస్తున్నార న్నారు. కూలీలకు వేతనాలు అందకపోవడం వల్ల వారి జీవితం అగమ్య గోచరంగా తయారైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ఉపాధి కూలీలకు వేతనాలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దిద్దె నాగేశ్వరరావు ఉపాధి కూలీలు పాల్గొన్నారు

# క్యాన్సర్ బాధితురాలికి అండగా నిలిచిన అతివలు.

## -మేము సైతం అంటూ ముందుకు వచ్చిన ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ.

అక్షర విజేత / బుట్టాయగూడెం.
చాలీ చాలని వేతనంతో అలా అలా గడుస్తున్న జీవితం లోకి క్యాన్సర్ అనే ఒక భయంకరమైన మహమ్మారి ప్రవేశించింది. అంతే ఒక్కసారిగా జీవితం తల్లకిందులుగా మారిపోయింది. ఒకవైపు పేదరికం మరొకవైపు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ బాధితురాలికి మేమున్నామంటూ భరోసా ఇచ్చారు ఆ ఊరి మహిళలు. వివరాలలోకి వెళితే...
బుట్టాయగూడెం మండలం విప్పలపాడు గ్రామానికి చెందిన పోలోజు రామమ్మ గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కిడ్నీ కోల్పోవడం జరిగింది. చేతికి అంది వచ్చిన కొడుకు ఒక యాక్సిడెంట్ లో తలకు తీవ్రంగా గాయపడి అనారోగ్య పరిస్థితులలో ఉన్నాడు. రామమ్మ కుమార్తె వద్ద ఉంటూ జీవనం సాగిస్తుంది. కనీసం వైద్య ఖర్చులకు కూడా డబ్బులు లేని పరిస్థితిని చూసి చలించిన ఆ గ్రామ మహిళలు ఇంటింటికి వెళ్లి



విరాళాలు సేకరించి 10,000 రూపాయలు రామమ్మకు అందించారు. తమ వంతు సహాయంగా ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చందా పండు 25 కేజీల బియ్యం మరియు కూరగాయలు అందజేశారు. విషయం తెలుసుకుని చలించిన మాజీ వార్డ్ మెంబర్ కొమరం సోమరాజు 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర వస్తువులు అందించారు. డ్వాక్రా



మహిళలు తమవంతుగా 600 రూపాయలు పోలోజు రామమ్మకు అందించి, అధైర్య పడవద్దని మేమంతా నీకు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చందా పండు, ఉపాధ్యాయులు శాస్త్రి మరియు వీరభద్రుడు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ముదిమాణిక్యం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన జైన ఆహ్లాదిని



అక్షర విజేత: చిగురుమామిడి:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన జైన భాను కృష్ణ కూతురు జైన ఆహ్లాదిని పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు 12000 రూపాయల విలువ గల నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ టై బెల్టు లు వారి తాత జైన ఆంజనేయులు ఉచితంగా అందజేశారు
ఈ సందర్భంగా స్కూల్ టీచర్లు జైన ఆంజనేయులు శాలువాతో సత్కరించి అభినందించారు.ఎక్కడో ఉద్యోగం చేస్తూ ఉన్నపటికీ తన స్వాగ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందాలనే ఉద్దేశ్యంతో తన కూతురు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు.ఇలాంటి సామాజిక కార్యక్రమాల ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు సంఖ్య పెరుగుతుదన్నారు ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ,ఉపాధ్యాయులు, గ్రామ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు

# పశుగ్రాస వారోత్సవాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి-పాడి రైతులకు 75 శాతం రాయితీపై పశుగ్రాసం విత్తనాలు- గ్రామీణ ఉపాది హామీ పథకం ద్వారా 100 శాతం రాయితీపై పశుగ్రాసాల అభివృద్ధి**

**-స్వంత భూమి కలిగిన యస్.సి., యస్.టి కుటుంబాలు, చిన్న, సన్నకారు రైతులు 10 సెంట్ల నుండి 50 సెంట్ల విస్తీర్ణములో మేలుజాతి పశుగ్రాసాల సాగుకు లబ్ధి**

**-పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులలో పాడి రైతులు విరివిగ పాల్గొనాలి -పశుగ్రాసం సాగుకు మేలైన పద్ధతులపై పాడి రైతులు అవగాహన పెంచుకోవాలి**








అక్షర విజేత ,పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పశుగణాభివృద్ధితో పాటు మేలురకం పశుగ్రాసలసాగు ద్వారా అధిక పాల ఉత్పత్తి, పునరుత్పత్తి సామర్థ్యం పెంపుదలకు 14 తేది వరకు నిర్వహించే పశుగ్రాస వారోత్సవాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు. పశుగ్రాసం వారోత్సవాలు సందర్భంగా పశుగ్రాసం సాగుకు పాడి రైతులకు 75 శాతం రాయితీపై విత్తనాలను పశువైద్య శాలలు లేదా రైతుసేవ కేంద్రాల ద్వారా అందిస్తామన్నారు. పశు పోషకులకు మేపుఖర్చు (దాణ) తగ్గించేందుకు 100 శాతం రాయితీపై బహు వార్షిక పశుగ్రాసలను అభివృద్ధి చేసుకోవడానికి జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 2 వేల ఎకరాల విస్తీర్ణములో బహువార్షిక పశుగ్రాసాలను సాగుచేయ్యలని లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. స్వంత భూమి కలిగిన యస్.సి., యస్.టి కుటుంబాలు, చిన్న, సన్నకారు రైతులు 10 సెంట్ల నుండి 50 సెంట్ల విస్తీర్ణములో మేలుజాతి పశుగ్రాసాలైన సూపర్ నేపియర్, %జూ3, జశీ4,జశీ%5 పెంచినట్లయితే 10 సెంట్లకు రూ.6,599/- 20 సెంట్లకు రూ. 13,195/- 30 సెంట్లకు రూ 19,795/- 40 సెంట్లకు రూ 26,394/- 50 సెంట్లకు రూ 32,992/-చొప్పున జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. పశుగ్రాసవారోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం 10.30 గంటలకు తాడేపల్లిగూడెం వెంకట రామన్నగూడెంలో నిర్వహించనున్న జిల్లా గేదల పరిశోదన కేంద్రం నందు మేలుజాతి పశుగ్రాసాల ప్రదర్సన, పాడిరైతులకు అవగాహన సదస్సులో తనతో పాటు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బొలిశెట్ శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ అవగాహన సదస్సులో పాడి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు

# కేంద్ర పథకాలను నీరుగార్చిన వైసీపీ

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: కేంద్ర ప్రభుత్వం జలజీవన్ ద్వారా అందించిన నిధులను గత వైసిపి ప్రభుత్వం నీరుగా వచ్చిందని దీంతో గ్రామాల్లో రక్షిత మంచినీటి పైప్ లైన్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆరోపించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ఆకు తీగ పాడులో జలజీవన్ పథకం ద్వారా 96. 30 లక్షల రూపాయలతో 6.5 కిలోమీటర్ల మేర నిర్మించే రక్షిత మంచినీటి పైపు లైన్ కు మంగళవారం ఆయన భవన నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల బాబ్జి తో కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి పాలనలో జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం విడుదల చేసిన రూ.25 వేల కోట్ల రూపాయల నిధులను వైసిపి నీరుగార్చింద న్నారు. 50 శాతం కేంద్ర ప్రభుత్వం 5%శీ% శాతం రాష్ట్రప్రభుత్వం భరించవలసి ఉండగా వైసిపి పూర్తిగా చేతులు ఎత్తేసిందన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ప్రోద్బలంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకరించి జల్ జీవన్ మిషన్ ను మరో రెండేళ్ల పాటు కొనసాగించారని అన్నారు. రైతులను ఆదుకునేందుకు కూ టమి ప్రభుత్వం ట్రాక్టర్లు , స్ప్రే డ్రోన్ లు,తార్పాలిన్ లను సబ్సిడీల ద్వారా అందిస్తున్నామని తెలిపారు. సంవత్సర కాలంలో నియోజకవర్గంలో రూ150 కోట్ల పనులకు శంకుస్థాపన చేశామని ఇప్పటికే రూ 100 కోట్ల పనులు పూర్తి కానున్నాయని చెప్పారు. ప్రజలు కూటమి సుపరిపాలనను స్వతహాగా గుర్తించాలని ఆయన సూచించారు.

# విద్యార్థులు దేశ ఐక్యతను చాటాలి

## ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్

అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: దేశ ఐక్యతను, భిన్నత్వంలో ఏకత్వాన్ని విద్యార్థులు చాటి చెప్పాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవ సందర్భంగా నియోజకవర్గంలోని కళాశాలల విద్యార్థులతో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ ర్యాలీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యతను చాటిచెప్పడానికే విద్యార్థులను ర్యాలీగా తిప్పుతున్నారని గుర్తు చేశారు. సాంస్కృతిక వైరుధ్యాలు ఉన్నప్పటికీ 'మనమంతా ఒకటే' అనే సందేశం ఈ ర్యాలీలో ఉందని, విద్యార్థులు కూడా ఇదే విషయాన్ని చాటిచెప్పాలని కోరారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో వారికి అనుగుణంగా ఆవిర్భవించిన ఏబీవీపీ ఆధ్వర్యంలో దేశ చరిత్ర ను తెలుసుకోవాలని కోరారు. విద్యతో పాటు దేశ భవిష్యత్తుకు పునాది వేసేందుకు ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పట్టణ శాఖ నాయకులు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మానూరి సత్యనారాయణమూర్తి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి ,పెంటపాడు మండల పార్టీ అధ్యక్షులు పుల్ల బాబి, పాలూరి వెంకటేశ్వరరావు పైబోయిన రఘు , గుండుమోగుల సురేష్ , చాపల రమేష్, బైనపాలెపు ముఖేష్, భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ దువ్వా శ్రీను, బాలకృష్ణ , కంచుమర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాద బాధితుని కుటుంబానికి జన సైనికులు అండ

## యోగానంద్ నివాసానికి వెళ్లి నిత్యావసర సరుకులు అందజేత-చిట్టెం అవినాష్ ఆధ్వర్యంలో కార్యక్రమం.

### భవిష్యత్తులోనూ తమ వంతు సహాయం అందిస్తామని భరోసా

అక్షర విజేత మంగళగిరి:
రోడ్డు ప్రమాదంలో గాయపడి జీవనాధారం కోల్పోయిన మంగళగిరి పరిధి టిడ్కో గృహ సముదాయంలో నివాసం ఉంటున్న వామనపల్లి యోగానంద్ కుటుంబానికి జనసైనికులు అండగా నిలిచారు. మంగళవారం సోషల్ మీడియాలో దాతలు చేయూతనివ్వరు అనే శీర్షికన వచ్చిన కథనానికి వారు స్పందించారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ పీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు చిట్టెం అవినాష్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర సరుకులను మంగళవారం యోగానంద్ నివాసానికి వెళ్లి అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ, యోగానంద్ కుటుంబానికి భవిష్యత్తులోనూ తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. తమ ఇబ్బందులను తెలుసుకొని సాయం అందించేందుకు ముందుకు వచ్చిన జనసేన పార్టీ నాయకులకు యోగానంద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పసుపులేటి బాబు, అనపర్తి సుకుమార





# దేశానికే ఆదర్శవంతమైన పాలన అందించిన వ్యక్తి వైయస్ఆర్.

దివంగత మహానేత వైయస్ రాజశేఖర రెడ్డి గారు విశ్వసనీయతకు మారు పేరుగా నిలిచారు.ఇన్చార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి ఇచ్చినమాటకు కట్టుబడి ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చిన వైయస్సార్ ఎప్పటికీ ప్రజల మనసుల్లో కొలువై ఉంటారుఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి సందర్భంగా మంగళగిరి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళగిరి నియోజవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కేక్ కటింగ్ చేసారు. ఈసందర్భంగా మీడియాతో ఇన్చార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి (%ణఎ=%) మాట్లాడుతూ. వైయస్ రాజశేఖర్ రెడ్డి విశ్వ నీయతకు మారుపేరు పేదల గుండెల్లో ఊపిరయ్యారు. జలయజ్ఞంతో అపర భగీరథుడయ్యారు. సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో తన పాలనలో చేసి చూపించి సిసలైన ప్రజానాయకుడిగా జేజేలు అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ ఇచ్చినమాటకు కట్టుబడి ప్రజా సంక్షేమానికి.అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చిన వైయస్సార్ ఎప్పటికీ ప్రజల మనసుల్లో కొలువై ఉంటారు.108 అంబులెన్సులను తీసుకొచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరినో బతికించి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజవర్గ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశీస్సులు ఉండాలి

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి కేంద్రం పథకాల ద్వారా చేస్తున్న ఆర్థిక సహాయాన్ని ప్రజలు దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. “వన మహోత్సవం - 2025” సందర్భంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద తాడేపల్లిగూడెం రూరల్ మండలం, దండగర్ర లో మొక్కలు నాటే కార్యక్రమంలో మంగళవారం రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట భీమ శంకర్రావు పాల్గొన్నారు. అనంతరం జలజీవన్ మిషన్ పథకం క్రింద రూ 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 60 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గం లో ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులను కొనసాగించిందని ఆయన అన్నారు. సుమారు రూ 160 కోట్ల రూపాయల నిధులతో ఏడాది కాలం గా అనేక శంకుస్థాపనలు,పనులు పూర్తి చేసామని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యార్థం క్రికెట్ గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, రెండు ఎస్ఎస్ ట్యాంకులు వంటి అనేక అభివృద్ధి పనులు నియోజకవర్గంలో చేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పి4 బంగారు పతకాన్ని ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. స్వచ్ఛందంగా ధనిక కుటుంబాలకు చెందిన



ఉద్యోగస్తులు పేదవారికి సహకరించి దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదవారిని దారిద్రరేఖకు ఎగువకు తెచ్చే ప్రభుత్వ ఆలోచనలను ప్రజలు ఆదరించాలని కోరారు. సమాజ శ్రేయస్సు కోరే ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఆసక్తి ఉన్న ప్రతి పౌరుడు వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మాకు ఆప్త మిత్రులు కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కొనసాగాలని ఆయన సహకారంతో గత సంవత్సర పాలనలో సుమారు ఐదు కోట్ల రూపాయలను వెచ్చించి నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్, రోడ్ల నిర్మాణం, స్మశాన వాటిక నిర్మాణం వంటి అనేక పనులకు సహకరించిన ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విధమైన సామాజిక స్పృహ తో నియోజకవర్గ అభివృద్ధి చేసిన నాడు వారి కుటుంబాలకు గౌరవం లభిస్తుందని ప్రజల్లో వారి పేరు చిరస్థాయిగా నిలుస్తుంది అని ఆయన అన్నారు.అనంతరం పారిశుద్ధ్య నిర్వహణ కోసం కొనుగోలు చేసిన ట్రాక్టర్ ను గ్రామపంచాయతీ వారికి అందజేశారు. శాసనసభ్యులు వారితోపాటు దండగర్ర సర్పంచ్ పిల్లా రాంబాబు , వార్డ్ సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, జనసేన పార్టీ తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబి, తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, అయినం బాలకృష్ణ, పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన రఘు, మైలవరపు రాజేంద్రప్రసాద్, కర్రి నాయుడు, రుద్ర రమేష్, బైనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు డైరెక్టర్ జగదీశ్వరి పరామర్శ.





అక్షర విజేత / బుట్టాయగూడెం
పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేట గ్రామంలో సోమవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాద బాధితులను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కాలిపోయిన ఇల్లును పరిశీలించారు.సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు , 25 కేజీలు బియ్యం మరియు కూరగాయలు అందించారు. బాధితులకు అండగా ఉంటామని , అధైర్య పడవద్దు అని జగదీశ్వరి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు గుబ్బల రాంబాబు , రెవెన్యూ అధికారులు , తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కే.ఈ.చిన్నిపాలెం మరియు పి.కొట్టం గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం....

## వ్యవసాయ శాఖ ఏ.ఓ.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం పీ.కొట్టం మరియు కె.ఈ.చిన్నిపాలెం గ్రామాల్లో మంగ్ల వారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.జె. చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి నారుమడి సాగు వివరాలు మరియు వరి విత్తనశుద్ధి గురించి వివరించడం జరిగింది వరి విత్తనాలకు సుడోమోనాస్ పౌడర్ తో విత్తనశుద్ధి చెయ్యడం ద్వారా వరిలో వచ్చే తెగుళ్లను అరికట్టవచ్చునని చెప్పారు . పంటలలో ఐపియమ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఈఓ లు పి.జగ్గ అప్పారావు , సురేష్, వ్యవసాయ సహాయకుడు రాంబాబు మరియు గ్రామ నాయకులు, జానీ వెంకటరమణ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో కేంద్ర బృందం పర్యటన



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం మండలం ఆరుగాలనులో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం మంగళవారం పర్యటించింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఒక బృందం గ్రామంలో పారిశుధ్యం, ఇంటింటి పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాలలు, ఆలయాలు, చర్చల్లో పరిశుభ్రత పై పరిశీలించారు. ఈ సందర్భంగా సత్య సర్వేక్షన్ కేంద్ర బృంద జిల్లా కోఆర్డినేటర్ మధుమతి ఇంటింటికి తిరిగి వ్యక్తిగత వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ వసతులు, పారిశుద్ధ్య అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కన్సల్టెంట్ ఎం సంతోష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో ఎం వెంకటేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజా శ్రీనివాస్, సర్పంచ్ పీతల బుచ్చిబాబు, కార్యదర్శి తల్లాప్రగడ రవిచంద్ర, ఎమ్మార్వో ఎం రవి కిరణ్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళగిరి ఆంధ్రప్రభ రిపోర్టర్ గా నాగరాజు...

అక్షర విజేత మంగకగిరి:
మంగళగిరి పట్టణ ఆంధ్రప్రభ రిపోర్టర్ గా యర్రబాలెంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాయుడు నాగరాజు నియమితులయ్యారు. స్థానిక ఆంధ్రప్రభ రాజధాని ప్రాంత బ్రాంచ్ మేనేజర్ దేవతి భగవన్నారాయణ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రభ ఆర్ఎం శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ భగవన్నారాయణ చేతుల మీదగా నాగరాజు నియామక పత్రాన్ని అందుకున్నారు. నాగరాజు గత రెండు దశాబ్దాల నుంచి వివిధ పత్రికలలో జర్నలిస్టుగా, ప్రెస్ క్లబ్ ఇన్చార్జిగా పనిచేసి మంచి పేరు సంపాదించారు. గతంలో పనిచేసిన ఆంధ్రప్రభలో తిరిగి రిపోర్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజధాని ప్రాంత పరిధిలోని పలువురు ఆంధ్రప్రభ జర్నలిస్టులతో పాటు ఇతర మీడియా ప్రతినిధులు కూడా నాగరాజుకు అభినందనలు తెలిపారు.



# కూటమి హయాంలో గ్రామాభివృద్ధి

## ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: గత ప్రభుత్వ పరిపాలనలో గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు
వనమహోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం కోరుమిల్లి లో మంగళవారం ఆయన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జితో కలిసి మొక్కలు నాటారు. నేడు ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల తో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గంలో అనేక గ్రామాలలో రోడ్లను అభివృద్ధి చేసి చూపామన్నారు. మరికొన్ని రహదారుల నిర్మాణానికి ఉపముఖ్యమంత్రిని కోరగా తక్షణం స్పందించి నిధులు మంజూరు చేశారని చెప్పారు. అత్యంత వేగవంతంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని తెలిపారు. ఓటు వేసి గెలిపించిన ప్రజలకు పని చేసి చూపే ప్రజా ప్రతినిధి అవసరమన్నారు. అవినీతి అరాచకాలతో ప్రజలను గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు హింసకు గురి చేసిందని వారి ధన దాహాన్ని తీర్చుకునేందుకు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో రైతుల ఖాతాలో సొమ్ములు లేక నరకయాతన అనుభవించారని, కూటమి ప్రభుత్వంలో పంట అందించిన 48 గంటల్లో రైతు ఖాతాలో సొమ్ములు పడుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎంపీటీసీ,జడ్పిటిసి, సర్పంచ్ ల పదవులు అలంకారప్రాయంగా ఉన్నాయని నేడు వారు ప్రజల మధ్య స్వేచ్ఛగా గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తున్నారని చెప్పారు. సమస్యలను పార్టీలకు అతీతంగా తీర్చేందుకు సాయ శక్తుల ప్రయత్నిస్తామని అన్నారు. గ్రామ స్వరాజ్యం కొరకు కూటమి నాయకులు నడుం బిగించారని వారికి దాతల సహకారం ఊపిరి పోస్తోందన్నారు. కోరుమిల్లి అభివృద్ధిలో భాగంగా అసంపూర్తిగా ఉన్న డ్వాక్రా భవనం నిర్మాణానికి చుండూరి సుబ్బారావు కుమారులు రూ 2లక్షల 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారని, అదేవిధంగా పిచ్చుకుల వెంకటేశ్వరరావు వాటర్ ప్లాంట్ ను అందించి ప్రజలను ఆదుకుంటున్నారంటూ ఆయన దాతలను కొనియాడారు. పి 4లో భాగంగా గ్రామం నుండి 134 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఆయా కుటుంబాలకు విద్యా వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి నూతన విధానాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకువెళుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో
కోరుమిల్లి సర్పంచ్, వార్డ్ సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, చుండూరి సుబ్బారావు కుమారులు గణేష్ మురళీ కృష్ణ, ఆనంద



సాయికుమార్, జనసేన పార్టీ నాయకులు జేనుల సురేంద్ర, పెన్నాడ భోగేశ్వరరావు, పిచ్చుకల వెంకటేశ్వర రావు, ములగాల శివ, ద్వారబంధం సురేష్, కాజులూరి మల్లేశ్వరరావు, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వర రావు,పైబోయిన రఘు, మైలవరపు పెదబాబు, గుండుమోగుల సురేష్, చాపల రమేష్, బైనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాలా మాదిగల మధ్య తీరని అవాంఛనీయ & కృత్రిమ శత్రుత్వాన్ని సృష్టించిమాదిగజాతిని బ్లాక్ మెయిల్ చేస్తున్న మందకృష్ణ నయ వంచకుడు మాదిగజాతి ద్రోహి

**అంబేద్కర్ భావాలానికి విరుద్ధంగా సమస్త మాదిగజాతిని మనువాదులకు మనువాద పార్టీలకు బానిసలుగా చేయ సంకల్పించి...తన స్వార్థ స్వప్రయోజనాల కోసం**

**3 దశాబ్దాల మాదిగజాతి శక్తియుక్తులను నిర్వీర్యం చేసిన మంద కృష్ణను మాదిగజాతి ఎన్నటికి క్షమించదు.**

**మాలలు మనువాదుల కన్నా ...మాదిగజాతికి మంద కృష్ణ చేసిన ద్రోహానికి...మంద కృష్ణను మాదిగజాతి ఎన్నటికి క్షమించదు**

**పంజాబ్ మాదిగల ( మాదిగజన సేవా సమితి ) వలె ...అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి తో ...%హాజ% వర్గీకరణ సాధనకు సుప్రీమ్ కోర్టులో న్యాయ పోరాటం చేయకుండా ...**

**3 దశాబ్దాల నుండి...%హాజ% వర్గీకరణకు మాలలు అడ్డు తగులుతున్నారని ఆరోపిస్తూఅన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉన్న మాలా మాదిగల మధ్య తీరని శత్రుత్వాన్ని సృష్టించి**

**మాదిగజాతిని బ్లాక్ మెయిల్ చేసిన మంద కృష్ణ ను మాదిగాజాతి ఎప్పటికీ క్షమించదు ...**

**మంద కృష్ణ మాదిగజాతి శిక్షకు గురికాక తప్పదుఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ విద్యావేత్త %ఁ% న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ హెచ్చరిక**

అక్షర విజేత చిలువూరు :
ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో...3 దశాబ్దాల పైబడిన “ %హాజ% రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం” లో ... అంబేద్కర్ రాజ్యాంగ స్పూర్తితో సుప్రీం కోర్టులో న్యాయపోరాటం (రాజ్యాంగ/న్యాయ సమీక్ష ద్వారా %హాజ% రిజర్వేషన్ల వర్గీకరణ సాధించడం చేతకాక ...అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మాలలు అడ్డు తగులుతున్నారని పదేపదే ఆరోపిస్తూ మాలలపై ద్వేషభావాన్ని రగిలించి రెండు ఉప కులాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి .. భవిష్యత్ లో పూడ్చలేని అగాధాన్నిసృష్టించిన మంద కృష్ణ 3 దశాబ్దాల పైబడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో కేవలం పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ద్వారానే వర్గీకరణ సాధ్యమని నమ్మి .ప్రతిసారి ఎన్నికల్లో ఏదో ఒక మనువాద పార్టీకి మద్దతు పలికి ...తన స్వార్థం /స్వలాభం %ఁ% ప్యాకేజీ కోసం మాదిగ జాతిని అగ్రవర్ణ మనువాద రాజకీయ పార్టీలకు బానిసలు/తొత్తులుగా మలిచే విశ్వ/విఫల ప్రయత్నం చేస్తున్న రాజకీయ కుట్రదారి %ఁ% “ఆధునిక మాదిగ మనవాది” %ఁ%సుప్రీమ్ కోర్టు లో రాజ్యాంగ న్యాయ సమీక్ష ద్వారా వర్గీకరణ సాధ్యమని తెలియని “రాజ్యాంగ అజ్ఞాని” మంద కృష్ణ 3 దశాబ్దాల పైబడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగజాతిని నిలువునా మోసం నమ్మకద్రోహం చేస్తున్నా %హాజ% వర్గీకరణ సాధన/చట్టబద్ధతకై కనీసం సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం చేతకాని మనువాద పార్టీలకు మాదిగజాతిని తాకట్టు పెట్టి ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మాదిగజాతి ఆత్మగౌరవాన్ని తరాలు తరగని కుటుంబ ఆర్థిక వనరుగా మార్చుకున్న మాదిగజాతి స్వజాతి ద్రోహి మంద కృష్ణ పంజాబ్ లో దశాబ్దాల నుండి అమలులో ఉన్న %హాజ% రిజర్వేషన్ల వర్గీకరణను సుప్రీమ్ కోర్టు కొట్టివేస్తే / రద్దు చేస్తే...సదరు రాష్ట్రంలో కృష్ణ మాదిగ వలె మాదిగలు మాలలపైన అడ్డు తగులుతున్నారని ఆరోపణ చేయలేదు. వైషమ్యాలు రెచ్చగొట్టలేదు.సుప్రీమ్ కోర్టులో రాజీలేని పోరాటం చేసి...చారిత్రక విజయం సాధించి...%హాజ% రిజర్వేషన్ల వర్గీకరణకు మార్గం సుగమం చేసి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన పంజాబ్ మాదిగలు. మంద కృష్ణ...నయవంచనకు నిలువెత్తు సాక్షాలు భారత్ సుప్రీమ్ కోర్టు రాజ్యాంగ ధర్మాసనం %హాజ% రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూల తీర్పు నేపథ్యంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం %హాజ% రిజర్వేషన్ల వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపే చట్ట సభలో చట్టంలో చేయకుండా కేవలం తాత్కాలిక ఉపశమనం కలుగజేసే ఆర్డినెన్సును రూపొందించినా చట్టం చేయమని మంద కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయకుండా మౌనం వహించుటయే కాక వర్గీకరణ జరిగిపోయిందని యావత్ మాదిగ జాతిని భ్రమల్లో ముంచడం తీవ్రమైన స్వజాతి ద్రోహమే . బ్లాక్ మెయిల్ చేయడమే.పార్లమెంటు ద్వారా కాకుండా .మహనీయులు అంబేద్కర్ రాజ్యాంగ స్పూర్తితో సుప్రీమ్ కోర్టు రాజ్యాంగ ధర్మాసనం చారిత్రక తీర్పు ద్వారా జటిలమైన %ఁ% సుదీర్ఘ %హాజ% రిజర్వేషన్ల వర్గీకరణ సమస్యను పరిష్కరిస్తే ...రాజకీయ రంగు పూలమొద్దన్న సుప్రీమ్ కోర్టు సూచనలను సైతం బేఖాతరు చేస్తూ మోడీ వల్లే %హాజ% వర్గీకరణ సాధ్యం అయిందని మాట్లాడుతూ మాదిగజాతి తప్పు దోవ పట్టించడం నేరం 1. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో... చంద్రబాబుముఖ్యమంత్రిత్వంలో ...కూటమి ప్రభుత్వం రాష్ట్రం యూనిట్ గా కాకుండా లోపభూయిష్ట / అమలు సాధ్యం కానీ జిల్లా యూనిట్ %హాజ% రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియను తెరపైకి తెచ్చినా 2. వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చట్టాన్ని రూపొందించకుండా ...తాత్కాలిక ఉపశమనం %ఁ% నిర్దిష్ట కాల పరిమితికి చెందిన కేవలం %+.ా% ను మాత్రమే రూపొందించినా 3. రాష్ట్ర శాసన సభలో .మాత్రమే.. వర్గీకరణ బిల్లును ఆమోదింపి శాసన మండలిలో వర్గీకరణ బిల్లును ఆమోదించడానికి నిర్దిష్ట నియమ నిబంధనలు పాటించకుండా అర్ధంతరంగా శాసన మండలిని ఎప్పుడూ లేనివిధంగా ప్రొరోగ్ చేస్తున్నా 4. సుప్రీమ్ కోర్టు రాజ్యాంగ ధర్మాసనం చారిత్రక తీర్పు మార్గదర్శకాలకు వ్యతిరేకంగా %హాజ% వర్గీకరణను సమాజాత శ్రేణులుగా కాకుండా విషమజాత శ్రేణులువా 3 గ్రూపులుగా విభజించినా 5మాదిగ %ఁ% మాదిగ ఉపకులాల %ఁ రాజ% ల్లో బాగా అభివృద్ధి చెందిన మిగిలిన సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం అందించడం కోసమే వర్గీకరణ చేస్తున్నామని పైకి చెబుతూనే భ్రమలు కల్పిస్తూనే రోస్టార్ విధానంలో అడ్డదారిన మాలలకు అదనపు లబ్ది చేకూర్చడానికి సదరు మాల సామాజిక వర్గాన్ని అభివృద్ధి చెందని ఆది ఆంధ్రా , ఆది ద్రావిడ వర్గాలతో కలిపి ఒక విషమజాత శ్రేణిని (గ్రూప్) ను రూపొందించినా 6.లోపభూయిష్ట రోస్టర్ విధానంలో మాదిగజాతికి ముఖ్యంగా మాదిగ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగినా కూటమి ప్రభుత్వంతో కనీసం ప్రశ్నించకుండా కూటమి ప్రభుత్వంతో పూర్వం చేసుకున్న చీకటి ఒప్పందం మేరకు కనీసం



ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఇంకనూ తానే వర్గీకరణ కోసం పెద్ద పోరాటం చేశానని నిస్సిగ్గుగా మంద కృష్ణ స్వయం ప్రకటన చేయడం దారుణం %ఁ% గర్హనీయం 7. 3 దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగలకు సామాజిక న్యాయం జరగకుండా మాలలు అడ్డు తగులుతున్నారని పదే పదే ఆరోపిస్తూ మాలామాదుగల మధ్య తీరని వైరాన్ని కృత్రిమ అవాంఛనీయ శత్రుత్వాన్ని సృష్టించిన మంద కృష్ణ....తన కుటుంబంలో మాత్రం సదరు మాల సామాజిక వర్గంతో బలమైన సంబంధ బాంధవ్యాలు నెలకొల్పడం దారుణం ( భార్య...మాల, అల్లుడు మాల కోడలు...మాల) ఇప్పటికైనా వాస్తవాలు పరిశీలించండి మాదిగ ప్రజలారా ?!3 దశాబ్దాల పైబడి మాదిగజాతికి మంద కృష్ణ మాదిగ చేసిన మోసం %ఁ% నమ్మక ద్రోహానికి యావత్ మాదిగజాతి గుణపాఠం చెప్పాలి %ఁ% ప్రతీకారం తీర్చుకోవాలి మంద కృష్ణ మాదిగ పల్లెలకు రాకుండా.వెలివేయాలి.ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ పిలుపు

## టి.తిమ్మాపురం, టి. వెంకటాపురం గ్రామాలలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ దివ్య...









అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు.నియోజక వర్గంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా ఇవాళ కి వెంకటాపురం టి.తిమ్మాపురం గ్రామాలలోమండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి ఆధ్వర్యంలో ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి పర్యటించారు.ఇంటింటికీ వెళ్ళిన యనమల దివ్యతో ముచ్చటించిన మహిళలు తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలెండర్లు అందిపుచ్చుకున్నామని ఎలాంటి వివక్షత లేకుండా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాయని వివరించారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ యడ్ల అప్పారావు మాజీ వైస్ ఎంపీపీ కాపారపు అబ్బులు, కూటమి నాయకులు అత్తి అచ్యుత రావు,పోల్నాటి కృష్ణ అత్తి వెంకట సుబ్బారావు,బండి త్రిమూర్తులు పాల్గొన్నారు

## యనమలను సత్కరించిన మంత్రి పార్థసారథి.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పరిపాలనాధక్షుడని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి అన్నారు.యనమల ఆర్థిక మేధావి ఆయన మేధాసంపతి ఆర్థిక క్రమశిక్షణతో ఆంధ్ర ప్రదేశ్ కు అభివృద్ధి దిక్సూచి గా నిలిచిన యనమల రామకృష్ణుడు పార్టీ సిద్దాంత కర్తగా తెలుగు దేశం పార్టీని అనేక సంక్షోభాల నుంచి
గట్టెక్కించిన అనుభవం శీలి అని మంత్రి పేర్కొన్నారు.కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఇవాళ తుని నియోజకవర్గ పర్యటనకు వచ్చిన మంత్రి పార్ధసారధి తొలుత నేరుగా తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వెళ్ళారు.పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా పూర్వకంగా కలిసి మంత్రి యనమలను సత్కరించారు.అంతకు ముందు ఎమ్మెల్యే యనమల దివ్య, సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి,సుర్ల లోవరాజు యనమల లచ్చబాబుఅరిగెల నర్సింహమూర్తి, అంకంరెడ్డి రమేష్,గాడి రాజబాబు,బంటుపల్లి
అన్వేష్, దూలం మురళి తదితరులు పాల్గొన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై సమీక్షించారు.

## పట్టణంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి మరియు ప్రభుత్వం విప్ దివ్య.







అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తుని పట్టణంలో ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈనేపధ్యంలో తుని టౌన్ కూటమి
కార్యాలయాన్ని సందర్శించారు.ఇక్కడికి విచ్చేసిన మంత్రి పార్ధసారధి, ప్రభుత్వ విఫ్ యనమల లకు మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ నార్ల భువన సుందరి, వైస్ చైర్ పర్సన్ కుచ్చర్లపాటి రూపాదేవి సీనియర్ నేతలు మోతుకూరి వెంకటేష్ మల్ల గణేష్ తదితరు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే యనమల దివ్య అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ప్రసంగించిన మంత్రి పార్ధ సారధి ఐదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన వైకాపా సంక్షేమ పథకాలకు తామే అంబాసిడర్లుగా డాంభికాలు వెల్లడించేందుకు కాచుకుని కూర్చుందని వైసీపీ కల్లబొల్లి కబుర్లను కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచడానికి వైసీపీ నానా హైరానా పడిందని ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రోజులోనే వెయ్యి రూపాయలు పెంచిన ఘనత దక్కించుకున్నార న్నారు.ఇది ప్రజా
ప్రభుత్వం... ప్రజా సంక్షేమం విషయంలో ఎక్కడా తగ్గేదీ లేదన్నారు.67 లక్షలకు తల్లికి వందనం అమలు చేస్తామని,
కోటి మందికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు అందిస్తున్నామన్నారు.ఈనెలలోనే
అన్న దాత సుఖీభవ తొలి విడత నిధులు ఈనెలలోనే జమ చేస్తామని,ఆర్టీసి ఉచిత బస్ ప్రయాణం ఆగస్టు 15 నుంచి
ప్రారంభమవుతుందన్నారు.ఈకార్యక్రమంలో చింతంనీడి అబ్బాయి కుసుమంచి సత్యనారాయణ,అరిగెల నర్సింహమూర్తి దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, కుక్కడపు బాలాజీ బంటుపల్లి అన్వేష్, దూలం మురళి కూటమి నేతలు పాల్గొన్నారు.

## పోషన్ ట్రాకర్ యాప్ లో ఈకెవైసి, ముఖ గుర్తింపు నమోదు జూలై 10 కల్లా పూర్తిచేయాలి

**- టేక్ హెూమ్ రేషన్ పంపిణీ మొదటి దశ జూలై 15 కల్లా పూర్తిచేయాలి**

**- అంగన్వాడీ ప్రీ స్కూల్స్ లో హాజరు నమోదు పురోగతి కనిపించాలి..**

**- అంగన్వాడీ సిడిపివోలు, సూపర్ వైజర్లతో టెలీ కాన్ఫరెన్స్**

**నిర్వహించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



అక్షరవిజేత,ఏలూరు:
అంగన్వాడీ పోషణ్ ట్రాకర్ లో లబ్దిదారుల ఈకెవైసి, ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను జూలై 10 కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సిడిపివోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లను ఆదేశించారు. మంగళవారం సిడిపివోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో టేక్ హెూమ్ రేషన్ పంపిణీ, పోషణ ట్రాకర్ లో ఈకెవైసి నమోదు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల సంరక్షణలో భాగంగా పోషణ్ ట్రాకర్ లో ఈకెవైసి నమోదు, ముఖగుర్తింపు నమోదు తప్పనిసరని ఈ ప్రక్రియను ఖచ్చితంగా ఈనెల 10 కల్లా పూర్తిచేయాలన్నారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు టేక్ హెూమ్ రేషన్ పంపిణీ మొదటి దశ జూలై 15 కల్లా పూర్తిచేయాలన్నారు. జిల్లాలోని అంగన్వాడీ ప్రీ స్కూల్స్ లో పిల్లల హాజరు వృద్ధిచెందాలని ఈ విషయంపై ధృష్టిపెట్టాలన్నారు. పై మూడు అంశాలపై ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో నిరంతరం ఫోన్ చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖగుర్తింపు, ఈకెవైసి నమోదు అయిన వారికి మాత్రమే కేంద్రం నుండి బడ్జెట్ విడుదలవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి పి. శారద, సిడిపివోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

